www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 18 మార్చి 2025
5
తిరుపతి



'అమర'లో అరుదైన ఆపరేషన్

ప్రజాశక్తి - రేణిగుంట అమరా ఆస్పత్రిలో ట్రాన్స్‌కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ రీప్లేస్‌మెంట్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు ఛైర్మన్ డాక్టర్ ప్రసాద్ గౌరినేని, డైరెక్టర్ రమాదేవి గౌరినేని వైద్యుల బృందాన్ని అభినందించారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కార్డియాలజీ విభాగంలో నైపుణ్యం కలిగిన వైద్య బృందం తీవ్రమైన స్టెనోసిస్‌తో డీజెనరేటివ్ అయోర్టిక్ వాల్వ్‌తో బాధపడుతున్న 65 ఏళ్ల మహిళకు ఓపెన్‌హార్ట్ సర్జరీ లేకుండా విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట శివకృష్ణ, డాక్టర్ వెంకటేష్ గురజాల, డాక్టర్ నాగరాజ్ మకం పాల్గొన్నారు. ఓపెన్-హార్ట్ సర్జరీ ఒక ఎంపికగా ఉన్నప్పటికీ, దాని అధిక మరణాల రేటు తరచుగా జాగ్రత్తగా ఎంపిక చేయబడిన రోగులలో ట్రాన్స్‌కాథెటర్ వాల్వ్ ఇంప్లాంటేషన్‌ను మరింత అనుకూలమైన ఎంపికగా మారుస్తుందని సిటివిఎస్ అధిపతి డాక్టర్ నాగరాజ్ మకం పేర్కొన్నారు.

'శెట్టి'పల్లి.. సమస్యల 'పుట్ట'

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతి నగరానికి కూతవేటు దూరంలో ఉన్న శెట్టిపల్లిని కార్పొరేషన్‌లో విలీనం చేయడంతో ఇక అభివృద్ధి పరుగులు తీస్తుందని ఆ ఊరి ప్రజలు అనుకున్నారు. సరిగ్గా రెండేళ్ల క్రితం పంచాయతీగా ఉన్న శెట్టిపల్లిని కార్పొరేషన్‌లో విలీనం చేశారు. అయితే పన్నుల బాదుడు తప్ప, అభివృద్ధి శూన్యమని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. మౌలిక వసతుల కల్పన లేక పోవడంతో ఆ ప్రాంతం పల్లెనే తలపిస్తోంది. శెట్టిపల్లి పరిధిలో వెయ్యికి పైనే ఇళ్లున్నాయి. రెండున్నర వేల మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికలొచ్చిన ప్రతిసారీ బూర్జువా పార్టీలు వరాల జల్లు కురిపించడం తప్ప, అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ పూర్తిగా విస్మరిస్తూనే ఉన్నారు. తాజాగా సిపిఎం నిర్వహించిన ప్రజాచైతన్య యాత్రలో శెట్టిపల్లిలో సమస్యలు కోకొల్లలుగా వెలుగులోకి వచ్చాయి.

శెట్టిపల్లి భూ సమస్య దశాబ్దాలుగా కొనసాగుతోంది. ఇక్కడకు పరిశ్రమలు విరివిగా వస్తాయని ఎలక్ట్రానిక్ సిటీగా డెవలప్ చేస్తామని 2014లో అప్పటి ముఖ్యమంత్రి (ఇప్పటి) చంద్రబాబునాయుడు వరాల జల్లు కురిపించారు. ల్యాండ్‌పూలింగ్ కింద 470 ఎకరాల భూములను తీసుకున్నారు. అటు పంట లేదు. ఇటు అభివృద్ధి లేకుండా పదేళ్లుగా ఇక్కడి రైతులు వాపోతున్నారు. ల్యాండ్‌పూలింగ్ కింద తీసుకున్న భూములకు నష్టపరిహారం చెల్లిస్తూ, ప్లాట్ ఇవ్వాలని కోరుతున్నారు. ఇప్పటికీ శెట్టిపల్లి భూ సమస్య కొనసాగుతూనే ఉంది. ఇది ప్రధానమైన సమస్య. శెట్టిపల్లి గ్రామం, దళితవాడలో దాదాపు పూర్తిగా అర్హులైన వారు 40 మందికి పైగా ఉన్నా వారికి కూటమి ప్రభుత్వం ఇవ్వడం లేదని వాళ్లు వాపోతున్నారు. గత నాలుగేళ్లుగా కలెక్టరేట్, కార్పొరేషన్ చుట్టూ తిరుగుతున్నా ప్రయోజనం లేదు. రోడ్లులేవు. మురుగుకాల్వలూ లేవు. ఆ గ్రామంలో ఫ్లోరైడ్ సమస్య తీవ్రంగా ఉండడంతో దాదాపు పదేళ్ల కాలంలో 50 మంది కిడ్నీ వ్యాధులతో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటున్నారు. కిడ్నీ డయాలసిస్ చేయించుకుంటున్న వారికి 10వేల పింఛన్ ఇవ్వాల్సి ఉండగా అదీ అందడం లేదు. దళితులకు చెందిన 4.2 ఎకరాల స్మశాన భూమి ఉంది. అయితే దళితవాడలో ఎవరు చనిపోయినా పూడ్చాలంటే వారి బాధ వర్ణనాతీతం. దారి ఉండదు. రైతుల పొలాల్లో వెళ్లాల్సిందే. దళిత వాడ ప్రజలకు ఇప్పటికీ పక్కా ఇళ్లు లేవు. గతంలో రైతుల భూముల్లో పంటలు పండేటపుడు రైతులకు, దళితులకు పొలం పనులు ఉండేవి. ల్యాండ్‌పూలింగ్ పేరుతో పంటలు వేయకపోవడం వల్ల ప్రస్తుతం వారికి పనులు లేవు. దీంతో తిరుపతి నగరానికి హోటళ్లలోనూ, భవన నిర్మాణాల్లోనూ, ఆస్పత్రుల్లోనూ, తోపుడుబండ్లలోనూ పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు.

నా భర్త పింఛన్ ఇవ్వడం లేదు

దళవాయి మునిరాజమ్మ, శెట్టిపల్లి

నా భర్త కిడ్నీవ్యాధితో 14 నెలల క్రితం చనిపోయాడు. డయాలసిస్ కోసం ప్రభుత్వం పదివేలు పింఛన్ ఇచ్చేది. నా భర్త చనిపోవడంతో పింఛన్ ఆగిపోయింది. వితంతు పింఛన్‌కు అర్హురాలినని కలెక్టరేట్, కార్పొరేషన్ చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. రెండు పర్యాయాలు కలెక్టరేట్‌లోనూ కార్పొరేషన్‌లోనూ అర్జీలు ఇచ్చాను. అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తూనే ఉన్నారు.

శ్మశాన వాటికను ఆక్రమించారు

మణి, దళితుడు

4.2 ఎకరాల్లో దళితుల శ్మశాన వాటిక ఉండేది. దారి కూడా ఉండేది. పదేళ్ల క్రితం శెట్టిపల్లికి చెందిన ఓ వ్యక్తి మూడు ఎకరాలు ఆక్రమించుకున్నాడు. ప్రస్తుతం మా శ్మశాన వాటిక 1.2 ఎకరాల్లో మాత్రమే ఉంది. దారి లేదు. శవాన్ని పూడ్చాలంటే మా బాధలు వర్ణనాతీతం. ఈ సమస్యపైన దళితుల పక్షాన నిలబడి న్యాయ పోరాటం చేస్తున్నాను.

కిడ్నీ బాధితురాలిని

ఆదెమ్మ, శెట్టిపల్లి

నా భర్త పదేళ్ల క్రితం చనిపోయాడు. నేను దత్తత తీసుకుని సాకున్న బిడ్డ రెక్కలు వచ్చి ఎగిరిపోయాడు. ఒంటరిగా మిగిలాను. పైగా గత మూడేళ్లుగా కిడ్నీ మాయదారి రోగంతో బాధపడుతున్నాను. డయాలసిస్ చేయించుకోమని చెప్పారు. పింఛన్ రాలేదు. అనేకమార్లు అధికారుల కాళ్లావేళ్లా పడినా ప్రయోజనం లేదు.

పది పరీక్షలు ప్రారంభం

164 పరీక్ష కేంద్రాల్లో నిర్వహణ

తిరుపతిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - తిరుపతి, యంత్రాంగం

పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తిరుపతి జిల్లాలో 164 పరీక్ష కేంద్రాల్లో 31 సిట్టింగ్, 10 ఫ్లయింగ్ స్క్వాడ్,164మంది చీఫ్ సూపరింటెండెంట్ లు, 1526 మంది ఇన్విజిలేటర్‌ల పర్యవేక్షణలో ప్రశాంతంగా పరీక్షలను జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్వహించారు. సోమవారం ఉదయం తిరుపతి పట్టణంలోని స్థానిక రవీంద్ర భారతి, ఎంజీఎం పాఠశాలల్లో కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పరీక్షల నిర్వహణ సరళిని, పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేసిన వసతులను , వైద్య శిబిరం, తాగునీరు, మౌలిక సదుపాయాలు ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి ఎండల దష్ట్యా పరీక్షలు రాసే విద్యార్థులు అస్వస్థతకు గురికాకుండా తక్షణం వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావులేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సోమవారం నిర్వహించిన తెలుగు పరీక్షకు మొత్తం రెగ్యులర్ 26,670 మంది, ప్రైవేటు 133 మంది విద్యార్థులు అప్లై చేసుకోగా, వారిలో 26,504 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. మిగిలిన 299 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె ఎన్ ఎన్ కుమార్ పేర్కొన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో పరీక్షలు నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టారు.

- గూడూరు మండల పరిధిలో ఎనిమిది పరీక్షా కేంద్రాల్లో 1309 మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. తొలిరోజు కావడంతో తల్లిదండ్రులు పిల్లల్ని పరీక్షా కేంద్రాల వద్ద విడిచిపెట్టారు.
- బిఎన్ కండ్రిగ కల్లివెట్టు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆదివారం

కోటలో పరీక్ష రాసి బయటకు వస్తూ...

తెలుగు ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు నాదెండ్ల మురళి, ఆంగ్ల ఉపాధ్యాయులు జగన్నాధం కలిసి నైట్ విజిట్‌కు వెళ్లి విద్యార్థులకు మనోధైర్యం కల్పించారు. పబ్లిక్ పరీక్షలంటే భయం వద్దని అవగాహన కల్పించారు. పరీక్షలు జరిగే రోజుల్లో టీవీలు, సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లకు దూరంగా ఉండాలని సూచించారు.

- సత్యవేడులో 586 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇద్దరు గైర్హాజరయ్యారు. పరీక్షల చీఫ్ కార్తీముని సుబ్రమణ్యం, డిపార్టుమెంట్ అధికారి హరినాథ్, మారయ్య, వికె సుబ్రమణ్యం, విమల, హిజ్రానైల్స్ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారు. మాస్ కాపీయింగ్‌చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ రామస్వామి తెలిపారు. జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లోని పరీక్షా కేంద్రాలలో బాలురకు, బాలికలకు వేర్వేరు మరుగుదొడ్లు కేటాయించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు.
- వరదయ్యపాలెం మండలంలో 431 మంది విద్యార్థులకు 13 మంది గైర్హాజరయ్యారు.
- శ్రీకాళహస్తిలో 12 కేంద్రాల్లో 2030 మంది హాజరుకావాల్సి ఉండగా 2019 మంది హాజరయ్యారు. 11 మంది గైర్హాజరయ్యారని ఎంఇఒ భునేశ్వరి తెలిపారు.
- శ్రీకాళహస్తి రూరల్ ముచ్చువోలు పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి కొట్టేసాయి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో దండి రాఘవయ్య, గరికపాటి చంద్ర, పగడాల ప్రతాప్ పాల్గొన్నారు.

తిరుపతిలో బిడ్డల కోసం మండుటెండలో నిరీక్షిస్తున్న తల్లిదండ్రులు

విన్నపాలు..వినండయ్యా..!

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

జిల్లా నలుమూలల నుండి తమ సమస్యల పరిష్కారం వచ్చే ప్రతి అర్జీదారుడుకి గడువులోపు పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులుతో కలసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అత్యధికంగా పిజిఆర్ఎస్ కు వచ్చిన అర్జీలలో సింహభాగం రెవెన్యూ శాఖకు 165 అర్జీలు వచ్చాయి. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్రరెడ్డి, రోజ్ మాండ్ కూడా ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

కలెక్టర్‌కు 'వందనం'

'ప్రజాశక్తి' వార్తకు స్పందన....

గత సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రధాన సమస్యలను గుర్తించిన 'ప్రజాశక్తి' తనదైన శైలిలో వాస్తవ విషయాలను ప్రజా సమస్యలు సరే... 'కలెక్టరేట్ సమస్యలివి' అనే శీర్షికన ప్రచురించి ప్రజల ముందు ఉంచింది. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ సోమవారం పి జి ఆర్ ఎస్ కు వచ్చే అర్జీదారులకు నీటి సౌకర్యం కోసం క్యాన్‌లను ఏర్పాటు చేశారు. 'టీ' అందుబాటులో ఉంచారు. కలెక్టరేట్లో నిర్వహించే క్యాంటీన్లో ధరల నియంత్రణకు నేరుగా ఆదేశాలు జారీ చేశారు.

రాజకీయ వేధింపులు ఆగడం లేదు : వాణిశ్రీ, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి

ప్రభుత్వాలు మారుతున్నా అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు ఆగడం లేదు. గత ప్రభుత్వ హయాంలోనే అనుకుంటే ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరింతగా రాజకీయ ఒత్తిళ్లు ఎక్కువయ్యాయి. ఎన్నికల్లో తమకు పనిచేశారని వారి మద్దతుదారులకు అనుకూల పోస్టింగులు ఇవ్వడానికి అప్పటికే అంగన్వాడీ కేంద్రాల్లో పని చేస్తున్న వారిని బలవంతపు బదిలీలు చేయించడానికి పూనుకోవడం దారుణం. మాట వింటే సరే... లేకుంటే దాడులకు తెగబడటం ఎంతవరకు సమంజసం. గూడూరు క్లస్టర్ పరిధిలో ఇలాంటి ఘటనలు తీవ్రతరం అవుతున్నాయి. పోలీసులకు చెప్పిన పట్టించుకునే నాథుడే లేదు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై కూడా రాజకీయ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకోవడం హేయమైన చర్య. దీనిపై ఐసిడిఎస్ అధికారికి వినతి పత్రం సమర్పించాం.

నమ్మించి మోసం చేశారు : ఆర్.కె.మంజుల, ఏ. శిరీష (ఏఎన్ఎంలు), గొట్టుబ్రోలు పీహెచ్సీ పరిధి, నాయుడుపేట మండలం

కష్టపడి రూపాయి రూపాయి కూడబెట్టి చీటీ వేశామని, మొదట నమ్మించి, ఇపుడు భయపెడుతున్నాడని ఎఎన్ఎంలు ఆర్కె మంజుల, ఎ.శిరీష తెలిపారు. నాయుడుపేట మండలం, గొట్టుబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.బి.వికాస్(మెడికల్ ఆఫీసర్-1) కపిల్ చిట్ ఫండ్స్ సూళ్లూరుపేట బ్రాంచ్‌లో 50 లక్షల రూపాయలు చిట్ వేసి, దానిని పాడుకొని నగదు తీసుకున్నాడన్నారు. తాము కూడా ఒకరు 10 లక్షలు, మరొకరు 15 లక్షల చిట్ ఆ బ్రాంచ్ లోనే వేసామన్నారు. డాక్టర్ వికాస్ తీసుకున్న 50 లక్షలకు తాము ష్యూరిటీగా సంతకం చేసామని, ఇప్పుడు ఆ నగదును తిరిగి చెల్లించడంలో జాప్యం చేస్తూ తమకు కూడా రావలసిన నగదును రానివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ష్యూరిటీ ఉన్నందుకు రౌడీలతో బెదిరింపులకు దిగుతున్నారని వాపోయారు.

డిఎబకాయిలు చెల్లించండి: ప్రభుత్వ పెన్షనర్లు

రాష్ట్రంలోని 13 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు సమస్యల పరిష్కారంపై కూటమి ప్రభుత్వం దష్టి సారించాలని, పెండింగులో ఉన్న డిఏ బకాయిలు చెల్లించాలని, 2023 జూలై నుండి అమలు పరచాల్సిన 12వ పిఆర్సి కమిటీని నియమించాలని తదితర సమస్యలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో జిల్లా కలెక్టర్లను కలిసి వినతపత్రాలు అందజేసింది. ఇందులో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టర్ ను కలిసి తమ డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరామ నాయుడు, జిల్లా అధ్యక్షులు కేఆర్ శంకర్, సహాధ్యక్షులు టి.గోపాల్, నగర శాఖ ప్రధాన కార్యదర్శి సి. వెంకటేశం శెట్టి పాల్గొన్నారు.

పాఠశాలల విలీన ప్రక్రియ నిలిపేయాలి : ఎస్ఎఫ్ఐ

జిల్లావ్యాప్తంగా పాఠశాలల విలీన ప్రక్రియ నిలిపేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, నాయకులు వీరేష్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కెవిబిపురం మండలంలో 75 పాఠశాలలు ఉన్నాయని, వీటిలో ఎక్కువగా గిరిజనులు చదువుకుంటున్నారన్నారు. 3, 4, 5 తరగతులు చదువుతున్న విద్యార్థులను గుంటిపేడు గ్రామానికి పంపిస్తున్నారని, ఎస్ఎల్వి పురంలోని ఎస్సీ కాలనీలోని విద్యార్థులను ఐదు కిలోమీటర్ల దూరంలోని పాఠశాలకు మారుస్తున్నారన్నారు. కలెక్టర్ స్పందిస్తూ విలీన ప్రక్రియ ప్రారంభించలేదని, అభిప్రాయ సేకరణ దశలోనే ఉందని, సాధ్యాసాధ్యాల తరువాత ఒక అభిప్రాయానికి వస్తామన్నారు.

శ్రీసిటీ కార్మికుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - సత్యవేడు

సత్యవేడు మండలం శ్రీ సిటీ పరిధిలోని చిగురుపాలెం చెరువు కట్టపై రాజస్థాన్‌కు చెందిన శ్రీ సిటీ కార్మికుడు వేప చెట్టుకు ఉరి వేసుకుని చనిపోయిన సంఘటన చోటుచేసుకుంది. శ్రీ సిటీ పోలీసుల కథనం మేరకు... రాజస్థాన్‌కు చెందిన సిమ్ముంజి (45) అనే శ్రీ సిటీ కార్మికుడు హేమల్టన్ కంపెనీ నందు పనిచేస్తూ, చిగురుపాలెం గ్రామ పరిసరాలలో నివసిస్తూ ఉన్నాడు. ఆదివారం రాత్రి తనకున్న ఆరోగ్య సమస్యను, వ్యక్తిగత ఆర్థిక ఇబ్బందుల రీత్యాను మద్యం త్రాగి చింతిస్తూ వచ్చాడంటూ రాత్రి తోటి కార్మికులు తెలిపారు. అందరూ నిద్రపోయిన అనంతరం అక్కడే ఉన్న చెరువు కట్టమీదకి వెళ్లి వేప చెట్టుకు తాడుతో ఉరి వేసుకొని చనిపోయినట్లు సమాచారం. సమాచారం అందుకున్న శ్రీ సిటీ ఎస్సై హరి ప్రసాద్, సీఐ శ్రీనివాసులు సూచనల మేరకు మతదేహానికి సత్యవేడు సామాజిక ఆరోగ్య కేంద్రం నందు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు

జీవవైవిధ్యంపై విద్యార్థులకు బోధించాలి

ప్రజాశక్తి - క్యాంపస్ (తిరుపతి జిల్లా)

'శేషాచలం జీవ నిధి అని, విద్యార్థులకు ప్రత్యేక పాఠ్యాంశంగా జీవవైవిధ్యంపై బోధించాలని, తిరుమలను కాంక్రీట్ జంగిల్‌గా మార్చొద్దు' అని బయోడైవర్సిటీ ఛైర్మన్ నీలాయపాలెం విజయకుమార్ అన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం సెనెట్‌హాలులో 'శేషాచలం జీవవైవిధ్యం' సదస్సు సోమవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎపి బయోడైవర్సిటీ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ బ్యూరో కోఆర్డినేటర్ డాక్టర్ పాకనాటి హరికృష్ణయాదవ్, అక్షర ఫౌండేషన్ అధినేత హరిబాబు ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ జీవవైవిధ్యం పట్ల విద్యార్థి దశ నుంచి అవగాహన పెంపొందించాలన్నారు. ప్రస్తుత విద్యాశాఖ మంత్రి లోకేష్‌బాబు దృష్టికి తీసుకెళ్లి కరికులంలో జీవవైవిధ్యంపై పాఠ్యాంశాలు చేర్చేందుకు కృషి జరుగుతుందన్నారు. శేషాచలాన్ని తాను చిన్నప్పటి నుంచి చూస్తున్నానని, ఇక్కడ ఉన్నన్ని వనరులు ప్రత్యేకమైనవని, అంతరించిపోతున్న కొన్ని జీవజాలాలకు శేషాచలం కొండలు అవాసంగా ఉన్నాయన్నారు. నగరాల్లో జీవవైవిధ్య అడవులు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో తిరుపతిలోనూ జీవవైవిధ్య అడవిని ఏర్పాటు చేసేందుకు కలెక్టర్‌తో మాట్లాడామన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్ మాట్లాడుతూ రాయలసీమలో నీటి వనరులు ఉన్న ఏ ప్రాంతమైన జీవవైవిధ్యంతోపాటు దైవ సన్నిధిగా వెలసిల్లుతున్నదని, అలానే శేషాచలం జీవవైవిధ్యానికి ప్రతీక అని, దాని రక్షణ బాధ్యత అటవీ శాఖదే అన్నారు. వర్సిటీ విసి అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు మాట్లాడుతూ జీవవైవిధ్యానికి విశ్వవిద్యాలయ పరంగా కషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడా కార్యదర్శి డా

వెంకట్ నారాయణ మాట్లాడుతూ వర్సిటీ ఆంత్రోపాలజీ విద్యార్థిగా, పరిశోధికుడిగా శేషాచలంలో వైవిధ్య భరితమైన జీవజాతి తో పాటు పురాతన మానవజాతి సంచరించిన ఆనవాళ్లు లభించాయన్నారు. సామాజికవేత్తలు పి.నవీన్‌కుమార్‌రెడ్డి, కెఎన్‌బాలాజీ, శ్రీవత్స, రమణ మాట్లాడుతూ తిరుమలలో చెట్లను, అటవీ భూములను ధ్వంసం చేసి, నూతన నిర్మాణాల కోసం తిరుమలను కాంక్రీట్ జంగల్ గా మార్చొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పత్తిపాటి వివేక్, చంద్ర, ఆచార్య కామాక్షమ్మ, ఎన్ఎస్ఎస్ అధికారులు ఆచార్య మునేంద్ర, పూతాని శరత్ బాబు పాల్గొన్నారు.

క్రెడాయ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

క్రెడాయ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది. ఆదివారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఛైర్మేన్‌గా కె. గోపినాథ్, ప్రెసిడెండ్‌గా యం. రామ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్‌గా ఎ.రాజాష్ బాబు, ట్రెజరర్‌గా పి. నరసింహా రెడ్డి, జాయింట్ సెక్రటరీగా పి. శ్రీనాథ్ రెడ్డి ఎన్నికయ్యారు. సంస్థ అభివృద్ధి గురించి చర్చించారు. ఈ ఏడాదీ క్రెడాయ్ ప్రాపర్టీ షో నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి క్రెడాయ్ ట్రెజరర్ పి.రాజశేఖర్‌రావు పాల్గొన్నారు.

సకాలంలో పన్నులు వసూలు చేయండి : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

నగరంలో ఎక్కడా భూగర్భ డ్రైనేజీ కాలువల లీకేజీలు రాకుండా తగు చర్యలు చేపట్టాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సకాలంలో పన్నులు వసూలు చేయాలన్నారు. సోమవారం ఉదయం నగరపాలక సంస్థ పరిధిలోని 35 వ వార్డులో డిప్యూటీ మేయర్ ఆర్.సి.ముని కష్ణ, హెల్త్, ఇంజినీరింగ్, ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు, అనంతరం కార్యాలయంలో అధికారులతో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో భూగర్భ డ్రైనేజీ కాలువల లేకేజీల పై ఫిర్యాదులు ఎక్కువ వస్తున్నాయని అన్నారు. వీటిని అరికట్టేందుకు తగు ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా అస్థిపన్నులు, నీటి పన్నులు తదితర పన్నులను అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి సకాలంలో వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డిసిపి మహాపాత్ర, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు ఉన్నారు.

రుణాలు త్వరగా మంజూరు చేయండి : కమిషనర్

కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు ఎంపికైన వారికి త్వరగా రుణాలు మంజూరు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బ్యాంకర్లను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో బ్యాంకర్లతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూ లు నిర్వహించినా ఎందుకు మంజూరు చేయడం లేదని ప్రశ్నించారు. 1:2 నిష్పత్తిలో లబ్ధిదారులకు రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వద్ద రుణాలు మంజూరు కావాల్సి ఉందన్నారు. అన్ని దరఖాస్తులు పరిశీలించి త్వరగా పంపిణీ చేయాలని అన్నారు. డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఎల్.డి.ఎం.విశ్వనాథ్ రెడ్డి, సి.ఎం.ఎం. కష్ణవేణి, సోము పాల్గొన్నారు.

దళితులకు పట్టాలు ఇవ్వాలి : సిపియం

ప్రజాశక్తి - బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం కుంభాకం గ్రామానికి చెందిన దళితులు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సాగులో ఉన్న భూమికి పట్టాలు ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ సిపిఎం నాయకులు గంధం మణి ఆధ్వర్యంలో ఈ ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా కుంభాకంలోని రెవెన్యూ దాఖలాలో ఉన్న సర్వేనెంబర్ 81లో, 82 ఎకరాల 80 సెంట్లు భూమిని గత 15 సంవత్సరాల నుండి కుంభాకం దళితులు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఆ భూమిపై కన్నేసిన స్థానికేతరులు ఆ భూమి వారికి చెందినదని దళితులపై అనేక రకాలుగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బుచ్చినాయుడు కండ్రిగ సిపిఎం మండల కార్యదర్శి రమణయ్య ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించి, తహసిల్దారుకు వినతి పత్రం అందజేశారు. స్పందించిన తాసిల్దార్ త్వరలో అధికారులను పంపి, సర్వే చేయించి, దళితులకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. గత ఆరు రోజులుగా కనవనంబేడు దళితులు ఇంటి స్థలాలకోసం తాసిల్దార్ కార్యాలయం ఎదుట చేస్తున్న నిరాహార దీక్షకు సిపిఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కుంభాకం దళితులు పాల్గొన్నారు.

ఘనంగా ఆకర్ష్ రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమారుడు ఆకర్ష్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలు బియ్యపు మధుసూదన్ రెడ్డి నివాసంలో కేక్ కట్ చేసి ఆకర్ష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గం వ్యాప్తంగా విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడండి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: వేసవికాలం సమీపిస్తుండటంతో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని తహసీల్దార్ సుబ్రమణ్యం సూచించారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినతులను విచారించి పరిష్కరించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు పనులను చూపించి, వలసలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ త్రివిక్రమావు, ఎంఈఓ ముని సుబ్రమణ్యం, అగ్రికల్చర్ అధికారిణి భారతి, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ వింధ్య, ఎపీఓ భానుప్రియ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నల్లయ్య, ఏపిఎం మునయ్య తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ చెక్కులు అందుకున్న వారిలో పుత్తూరు మున్సిపాలిటీకి చెందిన టి. వాసుకు రు. 50,524 /- లు, ఎం. అబ్రహం లింకన్ కుటుంబంకు రు. 45,350 /- , ఎలిశెట్టి పద్మావతి కు రు. 1,62,000 /- లు, జి. శ్రీదేవి కు రు. 5,00,688/-లు పుత్తూరు రూరల్ వేపగుంటకు చెందిన ఎ. బాలాజీకి రు. 35,000/- నారాయణవణ గ్రామానికి చెందిన చిన్నపాపకు రు. 1,79,263 /- లు, నగరి మున్సిపాలిటీ కె వి పి ఆర్ పేట కు చెందిన ఈ. ఎస్. సుధా కు రు. 44,614 /- లు చింతల పట్టెడకు చెందిన ఆర్. ఎస్. జీవ కు రు. 20,000/- లు. నగరి రూరల్ మండలం అయనంబాకం గ్రామానికి చెందిన మునికేశవులు కు రు. 2,00,850 /- లు ఉన్నారు. మొత్తం 9 మందికి 12 లక్షల 38 వేల 289 రూపాయలు ఆర్థిక సాయం మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ధనపాల్ తదితరులు పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా వార్డులు

ప్రజాశక్తి-వెంకటగిరి టౌన్ : వెంకటగిరి మున్సిపాలిటీ పరిధి 1,2,3, వార్డులలో మారుమూల వీధులు అపరిశుభ్రంగా ఉన్నందున దోమల బెడద ఎక్కువైందని స్థానికులు వాపోయారు. వెంకటగిరి నుండి గూడూరు మెయిన్ రోడ్డు బంగారు పేట బీసీ కాలనీ ఏరియాలోని సైడు కాలువలలో మురుగునీరు నిల్వ చేరిఉన్నందున దోమలు ఉత్పత్తి అవుతున్నాయని ప్రజాశక్తి దృష్టికి తీసుకొచ్చారు. రాపూర్ క్రాస్ రోడ్డు ఏరియాలో పాత రైస్ గోడౌన్ దగ్గర చెత్త పేరుకుని ఉందని తెలిపారు. అక్కడే రోడ్డుకి ఇరువైపులా చేపలు అమ్ముకునేవారు వ్యాపారాలు చేసుకుంటూ ఉంటున్నారు. చేపల వేస్టేజ్ అంతా అక్కడే చెట్లల్లో వేయడం వలన చుట్టుపక్కల నివాసాలు ఉంటున్న వారికి దుర్వాసన వెదజల్లుతోందని, స్థానిక ప్రజలు తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి దోమల నివారణ కొరకు పాగింగ్ చేయించాలని, దుర్వాసనలు వెదజల్లకుండా చేయాలని ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని కోరుతున్నారు.

మేమ్ముంటున్నది ఆక్రమిత స్థలం కాదు

- కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారు : భూపయ్య కాలనీ గిరిజనులు
- గిరిజనులకు పక్కా ఇళ్లు నిర్మించాలి : సిపిఎం

ప్రజాశక్తి-నాయుడుపేట: తాముంటున్నది ఆక్రమిత స్థలం కాదని, కక్షపూరిత చర్యలపూ న్యాయం చేయాలని నాయుడుపేట భూపయ్య కాలనీ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం డిగ్రీ కాలేజీ విద్యార్థులు కాలేజ్ మైదానాన్ని భూపయ్య కాలనీ గిరిజనులు ఆక్రమించుకుని గుడిసెలు వేసుకున్నారని, వాటిని వెంటనే ఖాళీ చేయించి ప్రభుత్వం మైదానానికి చుట్టుపక్కల ప్రహరీ గోడ నిర్మించాలంటూ నిరసన కార్యక్రమం చేపట్టిన నేపథ్యంలో.. ఈ వివాదంపై గిరిజనులను వివరణ కోరగా వారు పై విధంగా స్పందించారు.

ఎన్నికల్లో సహకరించలేదని టీడీపీ నాయకుడి కక్ష సాధింపు

కూటమి ప్రభుత్వానికి చెందిన, ఒక భూస్వామి గత ఎన్నికల్లో కాలనీవాసులు ఆయనకు ఓట్లు వేయమని చెప్పారన్న కోపంతో కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ కాలేజ్ స్థాపించక ముందు నుంచే మేము ఈ కాలనీలో ఉంటున్నామని, మా కాలనీ ఏర్పడ్డాక డిగ్రీ కాలేజీ వచ్చిందని అలాంటిది మేము కాలేజీ స్థలాన్ని ఆక్రమించుకోవడం ఏంటని వారు ప్రశ్నించారు. నాయుడుపేట సిపిఎం పార్టీ నాయకులు శివకవి ముకుందా మాట్లాడుతూ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ చెపుతున్న దాంట్లో నిజం లేదని, రాజకీయ ఒత్తిళ్లకు లోబడి అభం శుభం తెలియనా అమాయకపు విద్యార్థులను రెచ్చగొట్టి ఇలా

గిరిజనులపైకి పంపడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఇది ఒక కళాశాల ప్రధాన అధ్యాపకుడు చేయవలసిన పని కాదని ఆయన అన్నారు. గతంలో కూడా ఇలాంటి వివాదం వచ్చినప్పుడు18 వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ రాజు మాకు అండగా నిలబడి ఈ స్థలాన్ని సర్వే చేయించి మా గుడిసెలు ఉన్న స్థలం మాకే చెందుతుందని, ఈ స్థలానికి డిగ్రీ కాలేజీకి మైదానానికి ఎలాంటి సంబంధం లేదని హద్దురాళ్లను కూడా పాతించారని గిరిజనులు తెలియజేశారు. ఈ సందర్భంగా భూపయ్య కాలనీలోని వెంకటేశ్వర స్వామి గుడి వద్ద భూపయ్య కాలనీ అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ.పుల్లయ్య పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కాలనీలో ఇప్పటికీ గిరిజనలు పూరి గుడిసెల్లో నివాసముంటున్నారని వారిపై అనేక రకాల దాడులు జరుగుతున్నాయని అన్నారు. వివాదాలకు ముగింపు పలుకుతూ, వారికి పట్టాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించాలని కోరారు. అధికారులు స్పందించి భూపయ్య కాలనీకి ఎంత స్థలాన్ని కేటాయించారో ఆ స్థలం లో హద్దు రాళ్ల ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి హరినాథ్ మాట్లాడుతూ ఒక నాయకుడికి ఎలక్షన్లో సపోర్ట్ చేయలేదన్న కోపంతో గిరిజనులపై కక్షపూరిత చర్యలకు పాల్పడడం సబబు కాదన్నారు. వెంకటగిరి సిపిఎం నాయకులు చెంగయ్య గిరిజనులు ఉద్దేశించి మాట్లాడుతూ మీపై ఎవరు ఎన్ని కుట్రలు చేసినా సిఐటియు మీకు ఎప్పుడు అండగా ఉంటుందని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. సిపిఎం నాయకులు మాట్లాడుతూ నాయుడుపేట ఎమ్మార్వో ఏ.రాజేంద్రను ఈ సమస్యపై కలవడం జరిగిందని, ఆయన సానుకూలంగా స్పందించి, సర్వే చేస్తామని గిరిజనులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. నాయుడుపేట రజక సంఘం నాయకుడు పుట్టయ్య మాట్లాడుతూ గిరిజనులు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని గిరిజనులపై జరుగుతున్న అన్యాయాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం కోసం పోరాడుతామని తెలియజేశారు.

భక్త కన్నప్ప ఆటో స్టాండ్ ప్రారంభం

ఆటో స్టాండ్ ప్రారంభిస్తున్న సిపిఐ నాయకులు

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి రూరల్ : మండలంలోని ఊరందూరు పంచాయతీ సమీపంలో సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో స్టాండ్ ప్రారంభించారు. ఆటో స్టాండ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమల గురవయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులు దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యానికి గురి కాకుండా, వారిని క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని తెలిపారు. అలాగే యాత్రికులతో మర్యాదగా మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గోపి, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలకు భరోసా

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : టీడీపీ సభ్యత్వంతో కార్యకర్తలకు ఐదు లక్షలు బీమా అందిస్తున్నట్లు రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య తెలిపారు. గ్రామపంచాయతీలలో సోమవారం ఆయన సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మండల టీడీపీ ప్రధానకార్యదర్శి ఏ.బాలాజీ, రూరల్ మండల మాజీ అధ్యక్షుడు కరుణా యాదవ్, తడుకు సర్పంచ్ బొబ్బిలి యాదవ్, టీడీపీ నాయకులు సుధాకర్ నాయుడు, మగేష్, ఈశ్వర్, వెంకటేష్, అమర్నాథ్, సుబ్బు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : 12వ పిఆర్ సి కమిషన్ ఏర్పాటు చేసి, పెన్షనర్ల సమస్యను పరిష్కరించాలని పుత్తూరు ఏపీ పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అసోసియేషన్ అధ్యక్షులు యుగంధర్ రాజు, కార్యదర్శి పి.కుప్పయ్యల ఆధ్వర్యంలో సోమవారం పుత్తూరు తాసిల్దార్ కార్యాలయం ఎదుట పెన్షనర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలు పరిష్కరించాలని మండల తాసిల్దార్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ ఎం.రామలింగం, టి.గురు శేఖర్ రెడ్డి, వెంకటకృష్ణ నాయుడు, రామచంద్ర రాజు, సభ్యులు పాల్గొన్నారు.

నేడు యంబియులో విష్ణు మంచు ఆర్ట్స్ ఫౌండేషన్ ప్రారంభం

ప్రజాశక్తి - రామచంద్రపురం (చంద్రగిరి) చంద్రగిరి మండలం, ఏ రంగంపేట సమీపంలో సాయినాథ్ నగర్, మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో మంగళవారం విష్ణు మంచు ఆర్ట్స్ ఫౌండేషన్ను ప్రారంభించనున్నట్లు యూనివర్శిటీ ఛాన్సలర్ మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రో ఛాన్సలర్ విష్ణు మంచు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, ప్రోహెూస్ట్ డాక్టర్ నాగరాజు రామారావు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కరుణాకరన్, రిజిస్టర్ డాక్టర్ సారధి, డీన్లు, ప్రొఫెసర్లు తదితరులు పాల్గొననున్నారు.

పీహెచ్సీలకు మాహర్దశ

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి: నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాలనలో మహర్దశ రానుందని టిడిపి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నెలకొన్న సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారన్నారు. పట్టణ పరిధి లోని 3 అర్బన్ హెల్త్ సెంటర్లను సోమవారం విజయ్ కుమార్ పరిశీలించారు. ప్రతి కేంద్రానికి రూ.10 వేలు చొప్పున తన వంతు రూ.30 వేలు వితరణగా అందజేశారు.

పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తాం

కాలువను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఫజిలుల్లా

ప్రజాశక్తి - నాయుడుపేట: నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని మురికి కాలువల పూడికలు తీసి పట్టణంలో పారిశుద్యాన్ని మెరుగుపరుస్తామని మున్సిపల్ కమిషనర్ ఎస్ కే పజిలుల్లా అన్నారు. ఇందులో భాగంగా సోమవారం లోతువాని గుంట వద్దగల విన్నమాల కాలవ పూడికతీసే కార్యక్రమాన్ని మొదలుపెట్టామని తెలిపారు. అధ్వానంగా ఉన్న విన్నమాల కాలవను పరిశీలించారు. విన్నమాల కాలవ పూడికతీత పనులు చేపడతామన్నారు. ప్రజలు పారిశుధ్య కార్మికులకు సహకరించాలని కోరారు.తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని సూచించారు. డ్రైనేజీ కాలవల్లో చెత్తను వేయకూడదన్నారు. ప్లాస్టిక్ బాటిళ్ల, సంచులు, చెత్తాచెదారాలను డ్రైనేజీ కాలవల్లో వేయడం వలన మురుగనీరు పారుదల నిలిచిపోయి, దుర్గంధం వెదజల్లే పరిస్థితులు ఏర్పడతాయన్నారు.

మిద్దెల హరి అండతో గుడి నిర్మాణం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మాజీ ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్, మాజీ ఆప్కో డైరెక్టర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మిద్దలహరి అండతో గంగమ్మ గుడి నిర్మాణం పూర్తయినట్లు కుందేటివారి వీధి యానాదులు కొనియాడారు. స్థానిక కుందేటివారి వీధిలో గంగమ్మ గుడి నిర్మాణ కుంభాభిషేక మహోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మిద్దెల హరిని ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. రాజకీయ కారణాలతో గుడి నిర్మాణాన్ని కొందరు నేతలు అడ్డుకున్నా, యానాదులపై ప్రేమతో మిద్దెల హరి ముందుండి పోరాడి పూర్తి చేయించారని అభినందించారు. అంతేకాకుండా రూ. లక్ష సాయమందించి యానాదులపై తనకున్న ప్రేమను చాటుకున్నారని ప్రశంసించారు. అనంతరం మిద్దెల హరి కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వైసీపీ నేతల బొజ్జ ముని ప్రభాకర్, కాలనీ పెద్దలు గంగమ్మ, చెంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

అగ్రకులాల పట్టాలు రద్దు చేయాలి

బి యస్ పి, సీపీఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా

ప్రజాశక్తి - కే వి బి పురం: కే వి బి పురం మండలం, రాజుల కండ్రిగ భూములు దళితులు సాగులో ఉన్నందున, అగ్రకులాల వారికి వున్న పట్టాలను రద్దు చేయాలని సోమవారం సీపీయం, బి యస్ పి పార్టీల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్, బీఎస్పీ పార్టీ సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి జై భీమ్ దన మాట్లాడుతూ కే వి బి పురం మండలం, రాజుల కండ్రిగ గ్రామంలోని సర్వే నంబర్ 416లో 13 ఎకరాల ప్రభుత్వ భూమిని, అదే గ్రామానికి చెందిన అగ్ర కులస్తులు అక్రమంగా పట్టాలు పొంది, దళితులపై దౌర్జన్యం చేస్తూ భూమిలోకి రానీయకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. సర్వే నంబరు 254 లో దళితులు 12 ఎకరాలు సాగు చేస్తుంటే అగ్రకులస్తులు దౌర్జన్యంగా మామిడి చెట్లను తొలగించడంపై ప్రశ్నించినందుకు వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రెవెన్యూ అధికారులు భూ ఆక్రమణలపై చర్యలు తీసుకొని వారిపై కేసులు పెట్టి సాగు చేసుకుంటున్న దళితులకు పట్టాలు ఇవ్వాలని తహసీల్దారు మునిరత్నకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ముని శంకర్, వరలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షుడు బీఎస్పీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పరుశురాంల ఆధ్వర్యంలో కే వి బి పురం గ్రామం నుండి ర్యాలీగా తాసిల్దార్ ఆఫీస్ వద్దకు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య, పోల్ నాయుడు కండ్రిగ పురుషోత్తం, రాజుల కండ్రిగ దళితులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) PUTTUR
O.S.No. 1/2025

Between:
G. Annapurana & Others ...Plaintiffs
And:
G. Lakshmi & others ....Defendants

SUIT SUMMONS TO THE DEFENDANTS No.1 TO 4 BY WAY OF PUBLICATION

To 1.G. Lakshmi W/o Late G.R. Munichandraiah
2. P. Indravathi W/o P. Sathish,
3.G. Hemakumar S/o Late G.R. Munichandraiah, Residing at D. No.6-10-386/AB. Ward No.6, Singalagunta, Tirupathi,
4. G. Kesavulu, S/o Late G.R. Munichandraiah, The defendants No. 1, 2 and 4 are residing at D.No.13-6-600/44/158/10, Ground Floor, Ward No. 13, P.K. Layout, Tirupathi.

Please take Summon/notice that, the above suit filed by the plaintiffs against you No.1 to 4 and another for partition of the plaint schedule properties, same is posted to 25-03-2025 for your notice. If you have got any objections You No.1 to 4 may appear before the above said Court at 10.30 A.M. on 25-03-2025, either in person for through an Advocate and file your objections, if you fail to do so, the matter will be decided exparte against you.

This is the order of this Hon'ble court
Sri Gali Ramesh, B.Com., H.L, Advocate, Puttur.

ఆర్టీసీ డిపోల్లో ఔట్ సోర్సింగ్ ఉపాధి అవకాశాలు

ఏపీఎస్ ఆర్టిసి కి చెందిన తిరుమల మరియు మంగళం డిపోల నందు బస్సులను వాషింగ్, మాపింగ్ చేయుటకు ఔట్ సోర్సింగ్ ప్రాతిపాదికగా పురుషులు, మహిళలు 30 మంది కావలెను. ఈ పనులకు నియమింపబడ్డ వారికి బస్సు పాస్ సౌకర్యం కల్పించబడును. ఔత్సాహికులు పై తెలిపిన డిపోలలో 25 వ తేదీలోపు సంప్రదించాలి. మరిన్ని వివరాలకు

సెల్: 9493373447 (వి.రమేష్, కాంట్రాక్టర్), 9989376568 (వి.ప్రసాద్).

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి తిరుపతి
O.S.NO. 129 / 2023

జి. సుబ్రమణ్యం ....వాది
Vs
జి. సుజాత మరియు ఒకరు ...ప్రతివాదులు

2 వ ప్రతివాదికి సమన్లు

To,
G. Rajesh, S/o Late G. Chengalraju,
S.B.R. Puram (Village) and Post,
Vadamalapeta Mandal, Tirupati (dist).

పై దావా లో మీ యొక్క హాజరుకు గాను 25-03-2025, తేదిన పై కోర్టులో వాయిదా వున్నది. ఆ దినం ఉదయం 10.30 గం॥లకు మీరుగాని, మీ తరపు వకీలు గాని, పై కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
రాయపనేని గజేంద్ర, బి.కాం., బి.ఎల్, అడ్వకేట్, తిరుపతి.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) PUTTUR
I.A.NO. 8/2025, O.N.No. 1/2025

Between:
G. Annapurana ....Plaintiff
And:
G. Lakshmi & others ....Defendants

IA NOTICES TO THE RESPONDENTS/ DEFENDANTS No.1 TO 4 BY WAY OF PUBLICATION

To 1.G. Lakshmi W/o Late G.R. Munichandraiah,
2. P. Indravathi W/o P. Sathish,
3. G. Hemakumar 8/o Late G.R. Munichandraiah. Residing at D.No.6-10-386/A8, Ward No.6, Singalagunta, Tirupathi,
4. G. Kesavulu S/o Late G.R. Munichandraiah, The Respondents No. 1, 2 and 4 are residing at D. No. 13-6-600/44/158/10, Ground Floor, Ward No. 13, P.K. Layout, Tirupathi,

Please take notice that, the above suit filed by the plaintiffs agairist you No.1 to 4 and another for partition of the plaint schedule properties, and also filed a petition in I.A.NO.8/2025 for ad-interim Injunction restraining You No.1 to 4 for not to raise any construction in the petition schedule mentioned property, same is posted to 25-03-2025 for your notice. If you have got any objections You No.1 to 4 may appear before the above said Court at 10.30 A.M. on 25-03-2025, either in person (or) through an Advocate and file your objections, if you fail to do so, the matter will be decided exparte against you.

This is the order of this Hon'ble court.
Sri Gali Ramesh, B.Com., B.L, Advocate, Puttur.

గ్రామ పంచాయితీ కార్యాలయము, కరకంబాడి

రిక.నెం.23/2025 తేది:17-03-2025

టెండరు ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, కరకంబాడి గ్రామ పంచాయితీ కి 2025-2026 సంవత్సరమునకు అనగా 01.04.2025 నుండి 31-03-2026 వరకు గ్రామ పంచాయితీకి అవసరమగు క్రింద కనిన వస్తువులను సరఫరా చేయుటకు షీల్డు టెండర్ల ద్వారా తేది: 28.03.2025 ఉదయం 10.00 గంటల నుండి 3.00 గం॥ల వరకు టెండర్లు స్వీకరంచబడును. స్వీకరించిన టెండర్లను హాజరైన టెండరుదారుల సమక్షమున 4.00 గంటలకు సదరు షీల్డు టెండర్లను తెరవబడును. టెండరు నందు పాల్గొను వారు ధరావత్తులను బ్యాంకరు చెక్కు, డి.డి ద్వారా (SBI Bank) పొంది అందజేయువలయును. సదరు టెండర్లను పాక్షికముగా, పూర్తిగా వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయితీ కార్యదర్శి కి పూర్తిగా అధికారము కలదు. మిగిలిన విషయములు ఆఫీసు పనిచేయు వేళలలో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	సరఫరా చేయవలసిన వాటి వివరములు వస్తువులు	చెల్లించవలసిన ధరావత్తు రూ.
1.	ప్రజారోగ్య పరికరములు సరఫరా కొరకు	5,000-00
2.	రక్షిత మంచినీటి సరఫరా పరికరములు సరఫరా చేయుట	5,000-00
3.	స్టేషనరీ పరికరములు సరఫరా చేయుట	1,000-00
4.	గ్రామ పంచాయితీ యొక్క నీటి సరఫరా మోటార్లు, స్టార్టర్లు రివైండింగ్ మరియు రిపేరు చేయుట మరియు మోటారు దించుట, బయటకు తీయుట	2,000-00
5.	గ్రామ పంచాయతీ నందు వున్న పాత ఇనుప సామాన్లు మరియు పాత వార్త పత్రికలు వేలం	1 ,000-00
6.	వీధి దీపముల విద్యుత్ పరికరములు సరఫరా చేయుటకు	5,000-00

షరతులు : 1. షెడ్యూలు ఫారము ఖరీదు రూ.500/-లు, 2. టెండరు షెడ్యూలు ఫారములను తేది: 24-03-2025 సాయంత్రం 5.00 గంటల వరకు పొందవలెను. 3. టెండర్లు రేట్లు మార్కెట్ రేట్లకు లోబడి అనగా యం.ఆర్.పి రేట్లకు లోబడి యుండవలయును.అధిక రేట్లను కోడ్ చేసిన యెడల టెండరును రద్దు చేయబడును. 4. ఐఎస్ఐ ముద్రగల నాణ్యమైన సామాగ్రిలు మాత్రమే సప్లై చేయవలెను. 5. Income Tax రిటర్న్, సేల్స్ టాక్స్ క్లియరెన్స్, వ్యాట్ వివరములను మరియు ఆధార్ కార్డు జతపరచవలెను. 6. గ్రామపంచాయితీ ఆర్థిక పరిస్థితిని బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- **శ్రీ యం.జి. రమేష్ బాబు**, పంచాయితీ కార్యదర్శి, కరకంబాడి గ్రామపంచాయితీ.
సం/- **శ్రీమతి కె. ఈశ్వరమ్మ**, సర్పంచ్, కరకంబాడి గ్రామపంచాయితీ.

క్రైం న్యూస్

కారు బోల్తా.. నలుగురికి గాయాలు

గాయపడిన వారిని అంబులెన్స్ వద్దకు తీసుకు వెళ్తున్న ఎస్ఐ మనోజ్ కుమార్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణ సమీపంలోని పురిటిపాలెం జాతీయ రహదారి వద్ద కారు బోల్తా పడి నలుగురికి గాయాలైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. గూడూరు రూరల్ ఎస్. ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు హైదరాబాదులో, సాఫ్ట్వేర్ కంపెనీలో పని చేస్తున్న మణికంఠ, అనూష, ఛాయాశ్రీ, మహేష్లు అద్దె కారులో తిరుపతి నుండి హైదరాబాదు వెళుతుండగా గూడూరు సమీపంలోని పురిటిపాలెం జాతీయ రహదారి వద్ద డివైడర్ను ఢీకొని కారు బోల్తా కొట్టింది. కారులో ఉన్న నలుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను హైవే అంబులెన్స్ ద్వారా గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వైసిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ అరెస్ట్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చరణ్ తేజను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యే సతీమణిపై అసత్య ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో ఈ నెల 8న పోస్టులు వచ్చాయి. సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు ప్రచారం చేశారంటూ చింతకాని సురేష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అసత్య ప్రచారాలు చేసిన వ్యక్తి పుదిపట్ల పంచాయితీ అరుంధతి పురంలో నివాసముంటున్న చరణ్ తేజగా పోలీసులు గుర్తించారు. ముద్దాయి సెల్ ఫోన్ ను పరిశీలించిన పోలీసులు గతంలో కూడా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినట్టు గుర్తించారు. దీంతో అతనిపై కేసు నమోదు చేసి కోర్టు ఎదుట హాజరపరిచారు. ఎలాంటి నోటీసు లేకుండా చరణ్ తేజను అరెస్టు చేయడం దారుణమని బాధితుడి బంధువులు ఆరోపించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి- రేణిగుంట: పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సోమవారం పల్లె వెలుగు బస్సు ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. సుమారు 50 సంవత్సరాలు కలిగిన వ్యక్తి రోడ్డుపై నడుచుకొని వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఎడమ కాలు పాదంపై నుండి వెళ్లడంతో నడి రోడ్డుపై అతను పడిపోయాడు. స్థానికులు రుయా హాస్పి కు తరలించారు వివరాలు తెలియాల్సి ఉంది.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో జరిమానా

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 28 మందికి రెండు లక్షల 80,000 జరిమాన విధిస్తూ నాలుగవ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి గ్రంధి శ్రీనివాస్ సోమవారం తీర్పునిచ్చారు.

In the Court of the VII Addl. District Judge : Gudur
I.A.No. 216 / 2024
O.S.No. 64 / 2015

1. Anipakala Chandraiah
2. Anipakala Latha
- Petitioners / Plaintiffs
Vs
Ponna Ramesh - Respondent /Defendant

Notice to Respondent / Defendant

Ponna Ramesh, S/o **Ankaiah,** Resident of H.No.16-986/4, 2nd floor, Padmanabha Street, Sriram Nagar Colony, Srikalahasti, Tirupathi District.

పై నెంబరున పిటిషనర్లు / వాదులు పై తెలిపిన కోర్టులో ఫైనల్ డిక్రీ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్లో మీకు నోటీసు నిమిత్తం **తే25-04-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

బి.బాలేంద్ర సింగ్, బి.ఎ., బి.ఎల్.,
బి.బాల ప్రదీప్, ఎం.బి.ఎ., ఎల్.ఎల్.ఎం.,
పిటిషనర్లు / వాదులు తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

ఫారమ్ నెం.14,
(రెగ్యులేషన్ 33(2) చూడండి)
రిజిష్టర్డ్ అక్నాలెడ్జ్మెంట్ ద్వారా, దస్తీ విఫమైతే ప్రచురణ ద్వారా
రికవరీ ఆఫీసర్ 1/2 వారి కార్యాలయం,
డెట్స్ రికవరీ ట్రిబ్యూనల్, హైదరాబాద్(డిఆర్టి2)
1వ అంతస్తు త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్ - 500001

డిమాండ్ నోటీసు

రికవరీ ఆఫ్ డెట్స్ & బ్యాంక్రప్టసీ చట్టం, 1993 లోని సెక్షన్స్ 25 నుండి 28 మరియు ఇన్కంటాక్స్ చట్టం, 1961, రెండవ షెడ్యూలులోని రూల్2 క్రింద నోటీసు

ఆర్/784/2024, తేది: 11.03.2025
కెనరాబాంక్
వర్సెస్
శ్రీ లక్ష్మీ వినాయక కన్స్ట్రక్షన్స్ మరియు ఇతరులు
టు

సిడి-1) శ్రీ లక్ష్మీ వినాయక కన్స్ట్రక్షన్స్, మెస్సర్స్ శ్రీ లక్ష్మీ వినాయక కన్స్ట్రక్షన్స్, ప్రొప్రయిటర్షిప్ రెప్బై ఇట్స్ ప్రొప్రైటర్, శ్రీ కె.బాలచంద్ర నాయుడు, తండ్రి కె.సుబ్రమణ్యం నాయుడు, ఇ.నెం. 23-80-8/301, ఫ్లాట్ నెం.301, ఆనంద నిలయం, రాయల్ నగర్, తిరుపతి - 517501

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా ఓ.ఎ/60/2024 లో ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్ రికవరీ ట్రిబ్యూనల్ హైదరాబాద్ (డిఆర్టి2) వారి జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేయబడిన రికవరీ సర్టిఫికెట్ నందు రూ.32,32,037.20 (రూపాయలు ముప్పై రెండు లక్షల ముప్పై రెండు వేల ముప్పై ఏడు రూపాయల ఇరవై పైసలు) పెండెంటిలైట్ మరియు తేది: 30.01.2024 నాటి నుండి ఏడాదికి 9.15% సాధారణ వడ్డీ ద్వారా భవిష్యత్తు వడ్డీ అమలులోకి వస్తుంది మరియు ఖర్చులు రూ.80455(ఎనభై వేల నాలుగు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే)లు బకాయి ఉన్నారని తెలియజేస్తున్నది.(ఉమ్మడి మరియు విడివిడిగా/పూర్తిగా/పరిమితంగా)

2. మీరు నోటీసు అందిన 15 రోజుల లోపు పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాల్సిందిగా ఆదేశించడమైనది. లేని యెడల రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం, 1993 మరియు ఇందులోని నియమాల ప్రకారం రికవరీ చేయబడుతుంది.
3. తదుపరి విచారణ తేది నాటికి లేదా ఆలోపు మీ ఆస్తుల యొక్క వివరాలను ప్రకటించాలని మిమ్ములను ఆదేశించడమైనది.
4. తదుపరి ప్రొసీడింగ్స్ కొరకు మీరు దిగువ తెలిపిన సంతకందారు ఎదుట తేది: 08.04.2025 ఉ.10.30 గం॥లకు హాజరు కావలెను.
5. పైన తెలిపిన బకాయితో పాటు మీరు దిగువ తెలిపిన వాటిని కూడా చెల్లించవలెను.
ఎ) ఈ సర్టిఫికెట్ /ఎగ్జిక్యూషన్ ప్రొసీడింగ్స్ ప్రారంభమయ్యే కాలానికి చెల్లించిచాల్సిన వడ్డీ.
బి) బకాయి వున్న మొత్తం రికవరీ చేయడానికి అయిన ఈ నోటీసు, వారెంట్లు మరియు ఇతర ప్రక్రియలకు అయ్యే ఖర్చులు, వ్యయాలు మరియు ఇతర ఛార్జీలను

నా యొక్క చేతి మరియు ట్రిబ్యూనల్ యొక్క ముద్రతో ఇవ్వబడినది. ఈ తేది: 11.03.2025

రికవరీ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యూనల్, హైదరాబాద్ (డిఆర్టి2)

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

➤ విద్యుత్ సమస్యల పరిష్కారానికే విద్యుత్ సదస్సులు

: ఎస్ ఈ సురేంద్ర నాయుడు

➤ విద్యుత్ సదస్సులో 18 ఫిర్యాదులు

మిట్ట కండ్రిగ విద్యుత్ సదస్సులో విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎస్ ఈ సురేంద్ర నాయుడు

ప్రజాశక్తి - రామచంద్రపురం : జిల్లాలో విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే ప్రధాన లక్ష్యమని ఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర నాయుడు అన్నారు. సోమవారం మండలంలోని మిట్ట కండ్రిగ, కమ్మ కండ్రిక గ్రామాలలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ సదస్సులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రైతులకు ప్రజలకు సంబంధించి విద్యుత్ సమస్యలైన లూజ్ లైన్లు, విరిగిన విద్యుత్ స్తంభాలు మార్పు, నూతన విద్యుత్ కనెక్షన్లు, తదితర సమస్యలను సదస్సులో అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ విద్యుత్ సదస్సులో ప్రజల నుండి 18 విద్యుత్తు సమస్యలపై ఫిర్యాదులు అందాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సదస్సులో వచ్చిన సమస్యలను విద్యుత్ శాఖ అధికారులు త్వరితగతిన, శాశ్వతంగా పరిష్కరించి ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఇలాంటి విద్యుత్ సదస్సులను ప్రతి గ్రామంలో నిర్వహించి విద్యుత్ సమస్యల రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానన్నారు. గ్రామాలలో రైతులకు ఏవైనా విద్యుత్ సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. పీఎం సూర్య ఘర్ (సౌర విద్యుత్ శక్తిపై) ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ ఈ సురేంద్ర నాయుడిని విద్యుత్ సమస్యల పరిష్కారానికి చక్కటి పరిష్కార వేదిక ఏర్పాటు చేసినందుకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి, ఎం తిరుమలరెడ్డి, ఎల్ సురేందర్ నాయుడు, కొరా హరిప్రసాద్, లెక్కల మహేష్ నాయుడు, కాకర్ల వేణుగోపాల్, ఏడిఈ శంకరయ్య, ఏ ఈ గిరి, వెంకట ముని యాదవ్, కిషోర్, జ్యోతి ప్రకాష్, బాలకృష్ణ, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థుల కోసం డీఎస్సీ కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ ఎస్ యు ఐ, ఐసా, జి ఎన్ ఎస్, నల్సా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అక్బర్, ఎన్ఎస్యుఐ మల్లికార్జున, ఐసా చిన్న, ఏఐఎస్ఎఫ్ ఓం రాజ్, జిఎన్ఎస్ శివ శంకర్ నాయక్, సుందర్, డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

తిరుమలలో రాజకీయ వ్యాపార ధోరణిపై పోరాటం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : ఎన్నో సంవత్సరాల నుంచి తిరుమలలో జరుగుతున్న రాజకీయ, వ్యాపార ధోరణిపై పోరాటం చేస్తున్నామని బి.సి.వై.పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ తెలిపారు. తిరుమల పాదయాత్ర సందర్భంగా సోమవారం అలిపిరి వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ అలిపిరి వద్ద ధార్మిక వ్యతిరేక కార్యకలాపాలకు భూములను కేటాయించడం, ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చిన అనుమతులను వెనక్కి తీసుకోవాలన్నారు. అనంతరం అలిపిరి నుంచి తిరుమలకు పాదయాత్ర ద్వారా వెళ్లారు.

దక్షిణ భారత వేద సమ్మేళనం ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్ :యస్వీయు, భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని మహర్షి సాందీపని రాష్ట్రీయ వేద విద్యా ప్రతిష్ఠానం, ఉజ్జయినిల సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల దక్షిణ భారత వేద సమ్మేళనం అత్యంత వైభవంగా సోమవారం వర్సిటీలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కుల సచివులు భాస్కరుడు, గణేష్ భట్, పిఆర్వో బ్రహ్మాచార్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కనుపూరు జాతరకు బస్సుల రూటుపై సమీక్ష

ప్రజాశక్తి -కోట : శ్రీ కనుపూరు ముత్యాలమ్మ జాతర సందర్భంగా సోమవారం కోట మండలంలోని స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ కటారి జే.జే.రావు ఆధ్వర్యంలో, దేవస్థానం చైర్మన్ చిల్లకూరు దశరధరామిరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో బస్సుల రాకపోకలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బస్సులను వెంకన్నపాలెం నుండి ఉచ్చూరువారి పాలెం, కర్లపూడి, బల్లవోలు మీదుగా నడపాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, ఇరిగేషన్ ఏఈ మునిరత్నం,ఆర్టీసీ ఇన్స్పెక్టర్ ఐ.క్రిష్ణమ్మ తదితరులు ఉన్నారు.

ఘనంగా వినియోగదారుల హక్కుల దినోత్సవం

ప్రజాశక్తి - క్యాంపస్ :శ్రీ పద్మావతి మహిళ డిగ్రీ, పీజీ కళాశాలలో వాణిజ్య విభాగం వారు సోమవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథిలుగా మాజీ ప్రిన్సిపల్, పద్మావతి మహిళ డిగ్రీ, పీజీ కళాశాల చిత్రపు స్వరాజ్యలక్ష్మి, గౌరవ అతిథి రమేష్ బాబులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నారాయణమ్మ, ఆటానమస్ కోఆర్డినేటర్ ఉమారాణి, ఐక్యుఏసి కో ఆర్డినేటర్ డా. సి భువనేశ్వరి దేవి, వాణిజ్య విభాగాధిపతి డా. ఏ మల్లీశ్వరి దేవి, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

కుల దురహంకారంతోనే నన్ను తొలగించారు : బొమ్మగుంట రవి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):తిరుపతి నియోజకవర్గంలో బీసీలపై కుల దురహంకారంతో పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని బొమ్మగుంట రవి అన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విషయమై భూమన కరుణాకర్ రెడ్డి స్పందించకపోవడం దారుణమన్నారు. తిరుపతి పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లం రవిచంద్ర రెడ్డి తొలగింపు కూడా దారుణమన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి - రామచంద్రపురం (చంద్రగిరి) పి.ఆర్.సి. కమీషన్ ఏర్పాటు చేసి, కమీషనర్ ను నియమించి, ఐ.ఆర్ ప్రకటించాలని ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ చంద్రగిరి మండల ప్రెసిడెంట్ పి జనార్ధన్ రెడ్డి కోరారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో వినతి పత్రాన్ని రెవెన్యూ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అరుణాచలం, పట్టాభి, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయం ముందు అలజడి

సాధుహిందు పరిషత్ ఆందోళన

ప్రజాశక్తి -తిరుమల:

ఏపీ సాధు హిందూ పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసనందా, బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ శ్రీవారి ఆలయం వద్ద ఆందోళనకు దిగారు. తిరుమలలో పవిత్రత కాపాడాలని, ముంతాజ్ హోటల్ నిర్మాణం ఆపాలని ఆందోళనకు దిగారు. ఆలయానికి సమీపంలోనే దాదాపు 40 మంది ఆందోళనకు దిగగా, భద్రతా సిబ్బంది కట్టడి చేయలేక పోయారు. అరగంట పాటు ఆలయం వద్ద నినాదాలతో కార్యకర్తలు ఆందోళన చేశారు. ఆలయం వద్ద ఏదో జరుగుతుందని భక్తులు భయాందోళనకు గురయ్యారు. దాదాపు 30 నిమిషాల అనంతరం శ్రీనివాసానందా, రామచంద్ర యాదవ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకొని తిరుపతికి తరలించారు. అయితే వరుస ఘటనలతో టీటీడీలో కలవరం మొదలైంది. టీటీడీ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటివి చోటుచేసుకుంటున్నాయని భక్తులు మండిపడుతున్నారు.

తిరుమలలో నిరసనలు నిషిద్ధం

: తిరుమల డీఎస్పీ విజయ్ శేఖర్

తిరుమలలో ధర్నాలు, నిరసనలు చేయడం నిషిద్ధమని తిరుమల డీఎస్పీ విజయ్ శేఖర్ తెలిపారు. తిరుమలలో తాము నిరసన చేయబోమని శ్రీనివాసానంద, రామచంద్ర యాదవ్ ముందుగానే తమకు చెప్పారన్నారు. తిరుపతిలోనే వీరికి నోటీసులు జారీ చేశామని తెలిపారు. టీటీడీ నిబంధనలు ఉల్లంఘించి ఆలయం వద్ద వీరు నిరసనకు దిగారని చెప్పారు. నిరసనకారులను అరెస్ట్ చేసి తిరుపతికి తరలించామన్నారు. ఆలయం వద్ద ఆందోళన చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని డీఎస్పీ విజయ్ శేఖర్ పేర్కొన్నారు.

చేనేత, మరమగ్గం కార్మికులకు ఉచిత విద్యుత్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రాష్ట్రంలోని చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ఏపి కాబినెట్ ఆమోదం తెలపడంతో నగరి నియోజకవర్గ చేనేత, మరమగ్గ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆచార్య దస్తగిరి సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - క్యాంపస్ : యస్వీయు హిందీ విభాగం విశ్రాంత ఆచార్యులు ఆచార్య దస్తగిరి మరణం పట్ల ఆ విభాగంలో సోమవారం సంతాప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ప్రకాష్, డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ సుజాత, డాక్టర్ నరసింహులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'శక్తి టీం'తో మహిళలకు భరోసా

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : మహిళలకు భరోసా కల్పించే విధంగా ఉండడమే శక్తి టీం ముఖ్య ఉద్దేశమని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. శక్తి టీమ్ అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మహిళ పోలీస్ సిబ్బందితో హెడ్ కోటర్స్ లో రెండు టీంలను ఏర్పాటు చేశామన్నారు. శక్తి యాప్‌ను అందరూ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా డిఎస్పి శ్రీ లత, ఉమెన్ ఎస్పై దీపిక, శక్తి టీం మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డిజైన్, డెవలప్‌మెంట్‌పై వర్క్‌షాప్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సంయుక్తంగా "ప్రోటోటైప్/ప్రాసెస్ డిజైన్, డెవలప్‌మెంట్" పై ప్రత్యేక వర్క్‌షాప్‌ను సోమవారం నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రధాన వక్తగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, అటల్ ఇన్క్యుబేషన్ సెంటర్, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం ప్రొఫెసర్ కె. నాగభూషణ్ రాజు పాల్గొని ప్రోటోటైప్ అభివృద్ధి, డిజైన్, ప్రాసెస్ డెవలప్‌మెంట్ అంశాలపై ప్రాముఖ్యతను వివరిస్తూ విలువైన మార్గదర్శకాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ టి. శోభారాణి, ప్రొఫెసర్ వి. సరిత, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : నగరానికి చెందిన ముగ్గురు లబ్దిదారులకు సిఎం ఆర్ ఎఫ్ చెక్కుల్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సోమవారం అందచేశారు. కిడ్నీ వ్యాధి బాధితుడు ఎర్రమిట్టకు చెందిన ఆళ్ల రాజుకు ఏడు లక్షల రూపాయలు, లివర్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆటోనగర్‌కు చెందిన కిరణ్ కుమార్‌కు రెండు లక్షల ఐదు వేల రూపాయలు చెక్కు, శ్రావణ్ కుమార్‌కు యాభై ఆరు వేల చెక్కు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు మహేష్ యాదవ్, బాబ్జీ, సాయి, రూపేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

హసీనా జాన్‌కు ' రంగస్థల మహిళా రత్న'

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి జిల్లా, రేణిగుంటకు చెందిన ప్రముఖ సాంఘిక, జానపద, పౌరాణిక నాటక కళాకారిణి దస్తగిరి హసీనా జాన్ "రంగస్థల మహిళా రత్న" పురస్కారాన్ని అందుకున్నారు. సర్ సివి రామన్ అకాడమి, రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం సంయుక్తంగా సికింద్రాబాదు హరిహర కళా భవన్‌లో 33వ ఉగాది సంబరాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా రేణిగుంటకు చెందిన హసీనా జాన్ "రంగస్థల మహిళా రత్న" విశిష్ట పురస్కారం అందుకున్నారు.

కొనుగోళ్లలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి : కలెక్టర్

తిరుపతి టౌన్: వినియోగదారులు వస్తువుల కొనుగోలు, సేవలు పొందే క్రమంలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ రిసోర్స్ పర్సన్ డా. జనార్ధన్ తదితరులతో కలిసి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి15 ఉంటుందన్నారు. ప్రతి వినియోగ దారుడు తప్పక బిఐఎస్‌కేర్ యాప్‌డౌన్లోడ్ చేసుకుని వినియోగదారులు వస్తు సేవల వివరాలు తెలుసుకోవచ్చు అని తెలిపారు. వస్తువులకు ఐఎస్ఐ , ఎలక్ట్రానిక్ వస్తువులకు సిఆర్ ఎస్, బంగారు ఆభరణాలకు హాల్ మార్క్ గుర్తులు గమనించి కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ డా యూసుఫ్, చెంచయ్య పాల్గొన్నారు.